ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 19 జనవరి, 2026 | పేజీలు :06

## ఆధ్యాత్మికతను కొనసాగించే విధంగా అన్ని విధాలుగా సహకారం



వివరాలు మెయిన్‌లో...

# నేటి నుండే నిర్మల్ సాంస్కృతిక జాతర..

## ఐదు రోజుల పాటు వైభవంగా 'నిర్మల్ ఉత్సవాలు'



**ప్రజాపక్షం/నిర్మల్ :**నిర్మల్ జిల్లా చారిత్రక వైభవాన్ని,కళా వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా నిర్వహించ తలపెట్టిన'నిర్మల్ ఉత్సవాలు' నేటి నుండి అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి.పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం వేదికగా ఈ నెల 23వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో కలిసి ఉత్సవాల ఏర్పాట్లను క్షుణంగా పరిశీలించారు.ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి చిన్న అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రధానంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన భారీ వేదిక,వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్,సాంస్కృతిక ప్రదర్శనల స్థలం,సందర్శకుల కోసం సిద్ధం చేసిన వసతులను ఆమె తనిఖీ చేశారు.నిర్మల్ జిల్లా అంటేనే కళలకు కాణాచి అని,ఆ వారసత్వం ప్రతిబింబించేలా విద్యార్థులచే ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఉత్సవాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లు,పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్లే జోన్లు,భారీ ఎల్ఈడి తెరలు సందర్శకులకు ప్రత్యేక ఆకరణగా నిలవనున్నాయి.కేవలం వినోదం మాత్రమే కాకుండా,జిల్లా చరిత్రను ప్రస్తుత తరానికి వివరించేలా ప్రదర్శనలు ఉండాలని ఆమె పేర్కొన్నారు.తాగునీరు,పారిశుద్ధ్యం,నిరంతర విద్యుత్ సరఫరా,సరిపడినన్ని మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ఈ ఉత్సవాలలో నిర్మల్ కోటల వైభవం,ఖిల్లా ప్రాశస్త్యం,ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నిర్మల్ కొయ్యబొమ్మల కళా నైపుణ్యాన్ని చాటిచెప్పేలా ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.వీటితో పాటు ఈ ప్రాంత వీర చరిత్రలో భాగమైన ఆదివాసీల పోరాట పటిమను,వారి విశిష్ట సంస్కృతిని నేటి తరానికి పరిచయం చేయనున్నారు.జల్,జంగల్,జమిన్,కోసం పోరాడిన కుమురం భీమ్ వంటి వీరుల గాథలను,ఆదివాసీల సాంప్రదాయ నృత్యాలైన గుసాడి,ధింసా వంటి కళారూపాలను ఈ వేదికపై ప్రదర్శించడం ద్వారా జిల్లా అస్తిత్వాన్ని చాటనున్నారు.అడవి బిడ్డల ఆచార వ్యవహారాలు,వారి జీవనశైలి ప్రతిబింబించేలా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయడం ఈ ఉత్సవాలకే హైలైట్‌గా నిలవనుంది.భద్రత విషయంలో రాజీ పడకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని,అలాగే స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను కేటాయించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.వేలాదిగా తరలివచ్చే గురికాకుండా కూర్చునేందుకు తగినన్ని కుర్చీలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా యంత్రాంగం అంతా సమన్వయంతో పనిచేసి ఈ ఉత్సవాలను ఒక మధుర జ్ఞాపకంగా మార్చాలని పిలుపునిచ్చారు.ఈ ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డిఓ రత్నకళ్యాణి,జిల్లా విద్యా శాఖ అధికారి భోజన్న,డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,డిఆర్డిఓ విజయలక్ష్మి ,వ్యవసాయ అధికారి అంజిప్రసాద్,హార్టికల్చర్ అధికారి రమణ,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,తహసిల్దార్ రాజు,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 930 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతంలో ఉన్న సింగూరు నుండి 930 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుందని ప్రాజెక్టు నీటిపారుదల శాఖ అధికారులు ఆదివారం సాయంత్రం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిసామర్థ్యం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలు కాగా ప్రస్థుతం 1402.88 అడుగులు, 14.830 టీఎంసీల నీటి నిల్వతో కొనసాగుతుందని, ప్రధాన పంట కాలువకు 1800 క్యూసెక్కుల నీటిని పంటసాగు అవసరాల కొరకు వదిలిపెడుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వెళ్ళడించారు.

## నాగమడుగులో పుణ్యస్నానాలకు పోటెత్తిన భక్తులు

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామ శివారులో గల ప్రాచీన ప రసిద్ధిగాంచిన నాగమడుగులో మాఘమ మావాస్యను పురస్కరించుకుని ఆదివారం భక్తజనం పెద్ద ఎత్తున తరతలివచ్చారు. ఉదయం నుండే భక్తులతో నాగమడుగు పరిసరాలు కిటకిటలాడాయి. వేద పండితులు సంజీవరావు, గ్రామసర్పంచు లక్ష్మయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమమావాస్య సందర్భంగా నాగమడుగులో స్నానాలు చేస్తే పాపాలు తొలగిపోయి పుణ్యం సిద్దిస్తుందని భక్తుల నమ్మిక. నిజాంసాగర్ చుట్టుపక్కల మండలాలే కాకుండా సంగారెడ్డి, మెదక్, నిజామాబాద్, హైదరాబాద్‌తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుండి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి పుణ్యస్నానాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అచ్చంపేట భజనమండలి ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు మహాన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా భక్తుల భద్రతకు, శాంతి భద్రతల పరిరక్షణకు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే 'అరైవ్ – అలైవ్' లక్ష్యం




వివరాలు మెయిన్‌లో...

## జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

**ప్రజాపక్షం/కరీంనగర్:**క్రికెట్ ఫదరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు పి.శ్రీ రిత్విక్, జి.అభిలాష్ లు అత్యంత ప్రతిభ కనబరిచి ఈ నెల 19 నుండి 22 వ తేదీ వరకు క్రికెట్ ఫదరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహారాష్ట్ర లోని నాగపూర్ లో జరగనున్న 36 వ జాతీయ స్థాయి సీనియర్స్ మెన్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా॥ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయులు జి.మహేష్, యస్.రాజు, సిహెచ్.సాజన్ లు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/కరీంనగర్:**కార్పొరేషన్ పరిధి లో కార్పొరేటర్ అభ్యర్థుల నుండి ఈ నెల 20 ఉదయం 10:30 నుండి కరీంనగర్ డిసిసి కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడతాయని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఈ కార్యక్రమాన్ని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జిల్లా చైర్మన్ మడుపు మోహన్ నగరంలోని 66 డివిజన్లకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోని అర్హతలున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తాము పోటీ చేసే డివిజన్ నుండి దరఖాస్తులను సమర్పించుటకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రామగుండంలో ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం పట్టణంలోని తబితా ఆశ్రమంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెదేపా వ్యవస్థాపకుడు, తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజమే దేవాలయంప్రజలే దేవుళ్లు అని ప్రజా సేవే పరమావధిగా ముందుకు సాగిన గొప్ప సామాజిక సేవకుడని, ప్రజల వద్దకు పాలన తెచ్చిన నాయకుడని, దేశ, రాష్ట్ర రాజకీయాల్లో అనేక మార్పులు తీసుకు వచ్చిన నేత అని పలువురు ఎన్‌టిఆర్‌ను కొనియాడారు.అభిమానులు మిర్జా ఇలియాజ్‌బేగ్, బియ్యాల మహేందర్, రవితేజ, రాజేష్, షేక్ ఇంతియాజ్, తంబాడి శంకర్, ప్రేమ్‌రాజ్, ఎల్.భాస్కర్, మర్రి కృష్ణ, ఆశ్రమ నిర్వాహకుడు భూక్య వీరేందర్‌నాయక్‌లు పాల్గొన్నారు.

# సంఘటిత శక్తి ద్వారానే సమస్యల పరిష్కారం

### ఒబిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.శంకర్

**ప్రజాపక్షం/కరీంనగర్:**సంఘటితంగా ఉండడం ద్వారానే సమస్యల పరిష్కార సాధనకు మార్గం సులభతరం అవుతుందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఓబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.శంకర్ అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అత్యధిక శాఖలతో రాష్ట్రంలోనే అతిపెద్ద రెండవ బ్యాంకుగా అవతరించిందని,గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలు అందించడంలో ముందువరసలో నిలిచిందని తెలిపారు. బ్యాంకు సాధిస్తున్న విజయాలలో ఓబీసీ ఉద్యోగుల పాత్ర మరువరానిదని ఆయన చెప్పారు.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ కరీంనగర్,జగిత్యాల రీజియన్ల ఉద్యోగుల సమావేశం ఆదివారం స్థానిక భగత్ నగర్ లోని వారాహి బాంకెట్ హాల్ లో సంగం ప్రాంతీయ కార్యదర్శి ఆలేటి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో బ్యాంక్ ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.దేవేందర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కొండపల్కల వేణుమాధవ్, బండారి శ్రీనివాస్, ఉప ప్రధాన కార్యదర్శులు వై.నవీన్ కుమార్, బాదినేని సుధాకర్, వ్యవహారాల కార్యదర్శి డి.శ్రీనివాస్, ప్రాంతీయ కార్యదర్శులు ఆలేటి రమేష్, వానరాస వెంకటేష్, కోశాధికారి రాజేష్ ఖన్నా, కార్యవర్గ సభ్యుడు కిరణ్ ప్రశాంత్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కరీంనగర్, జగిత్యాల రీజియన్ల పరిధిలోని బ్యాంకు శాఖలలో వివిధ హోదాలలో పని చేస్తున్న ఓబీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఓబీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈ సంఘం ఒక వారధిలా పని చేస్తున్నదని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యోగులు, వివిధ విభాగాల సిబ్బంది బదిలీలు,పదోన్నతులు, బ్యాంక్ రోజువారి వ్యవహారాలలో ఎదురవుతున్న ఇబ్బందులు వాటి పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలు, బ్యాంకు యాజమాన్యంతో వివిధ అంశాలపై జరపాల్సిన సంప్రదింపుల గురించి ఈ సమావేశంలో చర్చించారు. యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు రావుల సంతోష్ కుమార్, రవికుమార్, పి.దేవేందర్, కే.కోటయ్య, బి.సుధాకర్, డి.శ్రీనివాస్, తాళ్ల కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారినట్టు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదు

### మాజీ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్



**ప్రజాపక్షం/కరీంనగర్:**మేం పార్టీ మారినట్టు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని, మేం బిఆర్ ఎస్ లోనే ఉన్నామని, పార్టీ మారలేదని మాజీ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల క్రితం డివిజన్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వెలిచాల రాజేందర్ రావు తమ ఇంటికి వచ్చారని, ఇంటికి వచ్చిన అతిథిని సాధారంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించామని, అయితే వెంటనే ఆయన దగ్గర ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన కండువాలను మాకు కప్పారని, మేము వెంటనే ఆ కండువాలను తీసేశామని ఆ సమయంలోనే కొంతమంది గిట్టని వాళ్లు ఫోటోలు తీసి మీడియాకు అందించారని పేర్కొన్నారు. గతంలో రేకుర్తి డివిజన్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ లో చేరిన విషయాన్ని గుర్తు చేశారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నాయకత్వంలో డివిజన్ లో అనేక విధాలుగా కరీంనగర్ కు దీటుగా అభివృద్ధి చేశామని, పార్టీ వీడిపోవడం అనేది కేవలం కొంతమంది దురుద్దేశంతో చేసిన కుట్ర అని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 19వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రజల ముందుకు వెళుతున్నానని, ఎప్పటికైనా ఎమ్మెల్యే గంగుల వెంటే ఉంటామని, బిఆర్ఎస్ ను వీడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

# గోదావరిఖనిలో ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** దివంగత డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖని గాంధీనగర్‌లోని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్, తెదేపా పార్టీ కార్యాలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు మాట్లాడుతూ, తెదేపాను నెలకొల్పిన 9 మాసాల్లోనే ఎన్నికల్లో గెలుపొంది ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. పేద ప్రజల పక్షాన గొప్ప సంక్షేమ పథకాలు, నూతన మండలాల ఏర్పాటు, ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, రెండు రూపాయలకే కిలో బియ్యం, పేదలకు జనతా వస్త్రాలు, ప్రతి గ్రామానికి కరెంటు సరఫరా, గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడిపించిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్‌టిఆర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామన్నారు. తెదేపా నాయకులు ముదిగంటి దామోదర్‌రెడ్డి, పెగడపల్లి రాజనర్సు, కొండి శ్రీనివాస్, పాత నర్సింగరావు, నరెడ్డి స్వరాజ్యం, ఖుసి నర్మదా, చిట్యాల అశ్విని, మాటేటి లక్ష్మి , పాల్గొన్నారు.

# 'ఉచిత ఇసుక' పునరుద్ధరణపై సంబరాలు!

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని గ్రామాల్లో ఇందిరమ్మ పథకం కింద ఇంటి నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ఉచితంగా అందజేసే పథకాన్ని తిరిగి ప్రారంభించడం పట్ల ఆదివారం రాత్రి మూర్మూర్, ఎల్లంపల్లి, టిటిఎస్ అంతర్గాం గ్రామాల ట్రాక్టర్ యాజమానులు, డ్రైవర్లు, కూలీలు రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌కు ధన్యవాదాలు తెలిపారు. టిటిఎస్ అంతర్గాం ప్రధాన చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టాలని ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ చెప్పినట్లు ట్రాక్టర్ యాజమానులు తెలిపారు. కాగా, ఉచిత ఇసుక పథకాన్ని పునరుద్ధరించాలని గత కొన్ని రోజులుగా మూర్మూర్, ఎల్లంపల్లి, టిటిఎస్ అంతర్గాం గ్రామాల ట్రాక్టర్ల యాజమానులు, డ్రైవర్లు, కూలీలు కోరుతున్నారు. ఈ విషయమై రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌ను కలిసి వారు విజ్ఞప్తి కూడ చేశారు. రెండు మాసాలుగా ఉచిత ఇసుక పథకం నిలిపివేయడంతో ఇసుక కొరత కారణంగా ఇంటి నిర్మాణాలకు లబ్ధిదారులు ఇబ్బంది పడ్తున్నారని, ఉపాధి కరువై శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు భూనిర్వాసితులైన మూర్మూర్, ఎల్లంపల్లి ట్రాక్టర్ యాజమానులు, టిటిఎస్ అంతర్గాం గ్రామ ట్రాక్టర్ యాజమానులు, డ్రైవర్లు, కూలీలు ఇబ్బందిపడ్తున్న విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

## సోమనపల్లి సర్పంచ్‌ను సన్మానించిన మాజీ గవర్నర్



**ప్రజాపక్షం/అంతర్గాం :** రాష్ట్రంలో ఇటీవల గెలుపొందిన నూతన సర్పంచులను కుర్మ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం సోమనపల్లి గ్రామ సర్పంచి గుంట బాపును ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కేంద్ర మంత్రి, మాజీ హర్యానా గవర్నర్ బండారి దత్తాత్రేయ, ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.
ఈ సందర్భంగా సమితి వారి నూతన సంవత్సర క్యాలెండర్లను దత్తాత్రేయ ఆవిష్కరించారు. నూతనంగా గెలుపొందిన సర్పంచులకు శుభాకాంక్షలు తెలుపుతూ, గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని దిశా నిర్ధేశం చేశారు.

## అభ్యర్థి ఎవరైనా.. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టే ముఖ్యం!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం బల్దియా ఎన్నికల్లో అభ్యర్థులు ఎవరైన సరే కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టే ముఖ్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్‌టిపిసి పట్టణ అధ్యక్షులు అసిఫ్ పాషా తెలిపారు. ఆదివారం ఎన్‌టిపిసి మేర కాలనీలోని ఎఆర్‌ఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ప్రతిష్ట కంటే కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టే మాకు ముఖ్యమని, పార్టీ టికెట్టు ఏవరికి ఇచ్చిన అందరూ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిపిసి పట్టణ ప్రాంత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచానికి శ్రీరామరక్ష



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రపంచానికి శ్రీరామ రక్ష అని జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామ స్మరణ కార్యక్రమానికి రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం ముఖ్య అతిథిగా పాల్గొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కలకోట సత్యం మాట్లాడుతూ అంబేద్కర్ మహాజ్ఞాన సంపన్నుడు బాబా సాహెబ్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని,రాజ్యాంగ నిర్మాతగా ప్రజాభిమా నాన్ని చూరగొన్న మహనీయుడు అంబేద్కర్ ఆయన రాసిన రాజ్యాంగం ప్రపంచానికి శ్రీరామరక్ష అన్నారు. భారత రాజ్యాంగం రచనలో తనదైన ముద్ర వేసి సబ్బండ వర్గాల సమస్యలు ,అభివృద్ధికి సంక్షేమం కోసం సమగ్రంగా హక్కులు అవకాశాలు కల్పించి ప్రపంచానికి ఉత్తమ రాజ్యాంగంగా పరిచయం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి ఎనగందుల రమేష్, రజక సంఘ ఉపాధ్యక్షులు సాతల తిరుపతి, సాతల్ల భూమయ్య, సాతల లక్ష్మణ్, ఒడ్నాల లక్ష్మణ్, నేరెళ్ల చంద్రయ్య, శాతల్ల మహేష్, గ్రామస్తులు బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు జేరిపోతుల కొమరయ్య,తడగొండ విజయ్,వేల్పుల రాజేష్,దావుల రాకేష్,సామజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్,జెరిపోతుల అంజయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ 30 వ వర్ధంతి వేడుకలు



ప్రజాపక్షం/గొల్లపల్లి : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓరగంటి భార్గవరాం .అనంతరం వారు మాట్లాడుతూ మహానటుడిగా ,ప్రజా నాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని ప్రజాహిత పాలనకు సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా,జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిస్తున్నాను .రాష్ట్రానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు . ఆనాడు రాజకీయాలకు అంటరాని వారిగా మిగిలిన బిసి,ఎస్‌సి ఎస్‌టిఆర్యవైశ్య సమాజాన్ని చైతన్యపరిచి 9 నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చి విప్లవాత్మకమైన కార్యక్రమాలు తీసుకొని ఆంధ్రప్రదేశ్ ను భారతదేశంలోని అత్యున్నతమైన రాష్ట్రంలో తీర్చిదిద్దినాడు. పేద ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న ఆనాటి పటేల్ పట్వారి వ్యవస్థకు చరమగీతం పాడి ప్రజల ముంగిట్లోకి పరిపాలన తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ , 1982 ముందు ప్రజలకు బియ్యం అంటే తెలవని పరిస్థితులలో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన మహానుభావుడు ఎన్టీఆర్ పేద ప్రజలకు సగం ధరకే జనతా వస్త్రాలు 50 రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్తు రైతులకు అందించి రైతు పక్షపాతి పేద ప్రజలకు పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టిన మహానుభావుడు ఎన్టీఆర్. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించిన ఆడపడుచుల అన్న గా నిలిచిన మహాతేజ మూర్తి ఎన్టీ రామారావు ప్రతి గ్రామానికి ప్రభుత్వ పాఠశాలల నిర్మించి బిసి ఎస్‌సి ఎస్‌టి మైనారిటీ వర్గాలకు ఉచిత విద్యను అందించిన విద్యా నేత ఎన్టీఆర్ గ్రామాలలో అంగన్వాడీ స్కూల్స్ పెట్టించిన మహా ఘనుడు ప్రతి పల్లెటూరుకు ఆర్టీసీ బస్సులను నడిపించి ప్రజలకు సులభమైన ప్రయాణాన్ని అందించి ప్రతి గ్రామానికి జిల్లాకు అనుబంధము చేసి తారు రోడ్లు వేయించి ప్రజలకు పట్నాల బాట పట్టించిన మహా నాయకుడు మండల వ్యవస్థను స్థాపించిన నేత ప్రతి గ్రామములో ప్రజలు సురక్షితమైన నీరు త్రాగాలని ఉద్దేశంతో ప్రతి గ్రామంలో బావులు తవ్వించి ట్యాంకులు కట్టించి పైపులైన్ల ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటిని సరఫరా చేయించిన అపర భగీరథుడు ఎన్టీఆర్ అని అన్నారు. రాజకీయాలలో 1982 కు ముందు 50 సంవత్సరాల పాటు పరిపాలించిన సర్పంచులను చూసి ప్రజలు విసిగించుకున్న సందర్భంలో రిజర్వేషన్లను పెట్టి ఎస్‌సి ఎస్‌టి బిసి మహిళలను సర్పంచులుగా మండల అధ్యక్షులుగా అవకాశం ఇచ్చి ప్రోత్సహించి మహా నేతలుగా తీర్చిదిద్దినాడు. ప్రతి గ్రామంలో మహిళా సంఘాలను ఏర్పాటు చేసి ,నాంది పలికిన ఆయన మహిళలను ఆది పరాశక్తిగా భావించి ప్రతి రంగంలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచనతో మహిళలను ప్రోత్సహించిన మహా నాయకుడిగా చరిత్రలో నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో ఓరగంటి భార్గవ రామ్,తెలంగాణ తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,గర్వందుల రవి గౌడ్ తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు,రాగల శంకర్ రజక ,కందుకూరి తిరుపతి,సాన స్వామి, కొప్పుల స్వామి, నందు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో వాలీబాల్ టీం క్రీడాకారులకు నూతన ఉత్సాహం నింపడానికి మండల కేంద్రంలోని 13వ వార్డు సభ్యులు చెవుల మద్ది లలిత మల్లేష్ ఆదివారం క్రీడాకారులు టీషర్ట్స్ చేశారు .ఈ సందర్భంగా లలిత మల్లేష్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వమే కాకుండా మానసిక ఉల్లాసాన్నిస్తాయన్నారు. క్రీడా కార్యక్రమాలు యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచి శారీరకంగా మానసికంగా బలంగా తీర్చిదిద్దాయి .క్రీడను గెలుపోటములు తట్టుకునే ,మానసిక ధైర్యాన్ని ఇస్తాయన్నారు .క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు,క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు జట్టు భావన వంటి ,విలువలను పెంపొందిస్తాయి .యువత క్రీడలపై దృష్టి సాధించి చెడు ఆలోచనలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.

## ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం

ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి పట్టణంలోని రహ్మత్ పురాలో ముస్లిం మైనారిటీ దంపతులు ఫయాజ్ ఓసిమా దంపతులచే నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటికి ఆదివారం గృహప్రవేశం జరిపారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంగనబట్ల దినేష్ రిబ్బన్ కట్ చేసి నూతనగృహ ప్రవేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో నిరుపేదల ఆత్మగౌరవమైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తోందని దినేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్,మార్కెట్ కమిటి డైరెక్టర్ ఎండీ. రఫియోద్దీన్, నాయకులు సీపతి సత్యనారాయణ,సంగి ఆనంద్, స్తంభంకాడి గణేష్,వేణుగోపాల్,షేక్ సమీర్,రైసోద్దీన్ ,తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య



ప్రజాపక్షం/ధర్మపురి : ఈనెల 10 న ఇంటి నుండి వెళ్లి తిరిగిరాని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని శవమై కనిపించాడు. ధర్మపురి ఎస్సై గురుక మహేష్ కథనం మేరకు, మండలంలోని నేరెళ్ల గ్రామానికి చెందిన మంద సత్తెన్న శంకరమ్మలకు ముగ్గురు సంతానం. చిన్న కొడుకైన మంద నరేష్ (35) స్థానికంగా ఉంటున్నాడు. కాగా ఈనెల 10న మధ్యాహ్నం 12 గంటలకు ఇంట్లో భార్యతో కిరాణా షాపుకి వెళ్తున్నానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదు.నరేష్ కోసం ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో తల్లి శంకరమ్మ ధర్మపురి ఠాణాలో ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా ఆదివారం సారంగపూర్ మండలం బట్టపెల్లి గ్రామ శివారు చెలిమెలొద్ది గుట్ట వద్ద చెట్టుకు ఉరివేసుకుని శవమై కనిపించాడు.మృతుడు నరేష్ గా గుర్తించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.పోస్టుమార్టం నిమ్మిత్తం మృతదేహాన్ని జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## హెల్త్‌కార్డుల అమలుకు ప్రభుత్వం కసరత్తు

వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్* టిపి టిఎఫ్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : హెల్త్ కార్డులను అమలు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందని వేములవాడ శాసనసభ్యుడుప్రభుత్వ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిపిటిఎఫ్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. హెల్త్ కార్డుల విషయంలో అధికారులు నిబంధనలు రూపొందిస్తున్నారని,త్వరలోనే అందిస్తామని తెలిపినట్లు పేర్కొన్నారు. టెట్ కు సంబంధించి ముఖ్యమంత్రి సానుకూలంగా ఉన్నారని అవసర మైతే కోర్టులో కూడా ఇంప్లీడ్ అవుతాం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టెట్ లో సీనియర్లను మినహాయించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపి టిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమానాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య, సీనియర్ బాధ్యులు పంజాల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పురం వాసుదేవరావు, మందాడి శ్రీనివాస్ రెడ్డి, నూగురి దేవేందర్ ,కెవి రజినీరాణి , జిల్లా కార్యదర్శులు మైలారం తిరుపతి, చకినాల రామచంద్రం ,ఎడ్ల కృష్ణ చైతన్య రెడ్డి, బుస రాజేందర్ , వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ కృష్ణ , నరోత్తం రెడ్డి , పొన్నం శ్రీనివాస్, దూస సంతోష్, సంజీవ్, శ్రీధర్, జగిత్యాల శ్రీనివాస్ శ్రీరామోజు శ్రీనివాస్ రేగుల శ్రీనివాస్ , సుల్తాన్ శ్రీనివాస్, చకినాల భాస్కర్ , వేణుగోపాలరావు, భూమేష్, రాంప్రసాద్, రమేష్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానం



ప్రజాపక్షం/మల్లాపూర్ : సిరిపూర్ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పెంట సౌజన్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ సోమ నాగర్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి ,లను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘ భవనంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.విశ్వబ్రాహ్మణ సంఘ అభివృద్ధికి సహకరించి తోడ్పాటును అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## గోదావరి నీళ్లతో గ్రామ దేవతలకు జలాభిషేకం

ప్రజాపక్షం /మల్లాపూర్ : మండలంలోని కుస్తాపూర్ గ్రామంలో గోదావరి నీళ్లతో గ్రామదేవతలకు జలాభిషేకం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ప్రతి ఇంటి నుండి మొగిలిపేటలోని గోదావరి నదికి కాలినడకల చేరుకొని పుణ్యా స్నానాలు ఆచరించి బిందెలతో నీళ్ళని నెత్తిన ఎత్తుకొని గ్రామానికి చేరుకొని జలాభిషేకం జరిపించి తమ పిల్ల పాపలు చల్లంగా చూడాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని గ్రామ దేవతలను వేడుకుని మొక్కులను చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ జెల్లా రాజు,ఉప సర్పంచ్ సరికెల మహిపాల్, గ్రామస్తులు,తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాఘ అమావాస్య పర్వదిన వేడుకలు..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:పచ్చని ప్రకృతిలో సయంబువై కాలానికి,కథలకు వెలసిన అతీతంగా వెలసిందిగా అక్కపల్లి ఆదివారం బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం విలసిల్లుతుంది.కాలంమారిన ఆగని ప్రవాహం,చూస్తే ప్రకృతి విలసిల్లుతుంది,పక్షుల కిలకిలరావాలు బుగ్గజలదారలు నీటిని తాగగానే మనసే తేలికపడుతుంది,వానరసైన్యం కాపలగా ఉన్న బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయం పరమ పవిత్రంగ మారుతోంది.చిన్నగర్భగుడిలో అపరమైన శక్తి ఉంటోంది.అదే విధంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కేశవ పేరుహన్మాండ్లస్వామి ఆలయం వద్ద,గొల్లపల్లిలోని గాలంగుట్ట అభయాంజనేయస్వామి ఆలయం వద్ద సర్పంచ్ కొండ రమేశ్‌గౌడ్ అద్వర్యంలో మాఘఅమావాస్య జాతర వేడుకలు ఘనంగా జరిగాయి.భక్తులు ఉదయం నుండే దేవున్ని దర్శించుకుని మొక్కులను సమర్పించుకున్నారు. వెంకటాపురంలో అంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేకంగా ముస్తాబు అయ్యాయి.భక్తులు ప్రత్యేకపూజలు



చేసి ఘన ఏర్పాట్లు చేశారు.వేకువజామునే వందల సంఖ్యలో హజరుకాగ మద్యాహ్నం ప్రాంతంలో పాలకవర్గాలు అన్నప్రసాదం చేశారు.గొల్లపల్లిలో.సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సైరాహుల్‌రెడ్డికి ఆహ్వానం పలుకగా వారికి ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు.కార్యక్రమంలో పలు ప్రజాప్రతినిదులు ,అధికారులు,ప్రజలు హజరయ్యారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో అర్బన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆపద సమయంలో ఇవి మాకెంతో ఉపయోగపడతాయని సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఆపద సమయంలో మీకు అండగా ఉండి సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్న అన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సునీల్ రెడ్డి



**ప్రజాపక్షం/ మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ గ్రామానికి చెందిన మోర్తాడ్ మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నందం గౌడ్, వాళ్ల అమ్మ సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఈ విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టి ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో క్రీడా ప్రాంగణంలో లైటింగ్ ఏర్పాటుచేయడం ఎంతో గొప్ప విషయమని హిమ్మత్ నగర్ గ్రామ సర్పంచ్ కడుదూరి మమత సోమయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిమ్మత్ నగర్ గ్రామ వాలీబాల్ టీం యువతకు గ్రౌండ్ లైటింగ్ లైట్ కోసం రూ.70వేలు మెరుగు ఉమరమేష్ గౌడ్ ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ నీలమ్మ సోమిరెడ్డి, నాయకులు అనిత, వాలీబాల్ యూత్ అద్యక్షుడు నాగరాజు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ 30వ వర్ధంతి నివాళులర్పించిన: గణేష్

**ప్రజాపక్షం/గణపురం:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం గణపురం మండల కేంద్రం లోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు ఆర్‌పి గణేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రదీప్ ముదిరాజ్ నాయకులు ముప్పిడి శంకర్, తక్కల్లపల్లి దేవేందర్రావు, సల్వాది సదయ్య,బోల్ల శ్రీకాంత్ ముదిరాజ్, మచ్చిక రక్షిత్ పాల్గొన్నారు.

## రాములు కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని నారబోయిన గూడెం గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న సిబ్బంది రాములు అనారోగ్యంతో మృతిచెందగా ఆ కుటుంబానికి సర్పంచ్ ముడావత్ సోమయ్య, టీఎన్జీవో పాలకుర్తి యూనిట్ అధ్యక్షుడు బక్క మహేష్‌లు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పంచాయితి కార్యదర్శులు బండి పరుశరాములు, చంద్రశేఖర్, ఉప సర్పంచ్ గోరియా, నాయకులు బిక్షపతి, గ్రామ పంచాయితి సిబ్బంది పాష, శ్రీను, పాల్గొన్నారు.

# జైతాపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్టీ రామారావు 30వ వర్ధంతిని నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలోని ప్రధాన కూడలిలో పలువురు ఎన్టీఆర్ అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజానీకానికి రాజకీయాలు అంటే ఏమిటో తెలిసేలా చేసింది ఎన్టీ రామారావు అని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో పథకాల ద్వారా ఎన్నో సేవలు అందించాడన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై తెలంగాణ సాంస్కృతిని ప్రతిబింబించేలా విగ్రహాల ఏర్పాటు చేసిన మహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జైతాపూర్ ఉప సర్పంచి



భార్గవ్ చౌదరి, గ్రామస్తులు సూరిబాబు, కె.నారాయణ, గోపాల్ రావు, కంటే సత్యనారాయణ, సూర్య నారాయణ మూర్తి, బి.సత్యనారాయ, యువకులు పాల్గొన్నారు.

## మత్తులో మునిగిన రామ చిలుకలు,ఈత చెట్లపై ఆశ్చర్యకర దృశ్యం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** సాధారణంగా పక్షులు పండ్లను, గింజలను ఆహారంగా తీసుకుంటాయి. కానీ నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో ఒక వింత ఘటన చోటు చేసుకుంది. ఎడపల్లి గ్రామ శివారులో రామ చిలుకలు కల్లు తాగుతూ స్థానికులను ఆశ్చర్యానికి గురి చేశాయి. ఆదివారం ఉదయం ఎడపల్లి మండల కేంద్రం శివారులోని పులి చెరువు కట్టపై ఈత వనంలో గీత కార్మికులు ఈత చెట్లకు కల్లు ముంతలను తొలగించారు. అయితే చెట్టు పై భాగం నుంచి కారుతున్న తీయ్యటి కల్లును చూసిన రామ చిలుకల గుంపు, వరుసగా వచ్చి ఆ కల్లును జుర్రుకుంటూ తాగడం కనిపించింది. సాధారణంగా మనుషులు తాగే ఈ ప్రకృతి పానీయంపై చిలుకలు మనసు పడటం, ఎంతో ఇష్టంగా తాగడం చూసి అటుగా వెళ్తున్న వారు నోరెళ్లబెట్టారు. ప్రకృతి సిద్ధమైన పానీయం కావడంతో ఆ మధురాన్ని ఆస్వాదించడానికి ఈ పక్షులు అలవాటు పడి ఉంటాయని స్థానికులు చర్చించు కుంటున్నారు. పచ్చని ప్రకృతి ఒడిలో, ఎర్రని ముక్కును రామ



చిలుకలు ఈత చెట్టుపై వాలి కల్లు తాగుతున్న ఈ దృశ్యం చూసే వారికి ఎంతో కనుల విందుగా అన్పించింది. ఈ అరుదైన దృశ్యాన్ని కొందరు తమ సెల్‌ఫోన్లలో బందించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ప్రస్తుతం ఈ వార్త వైరల్‌గా మారింది. పక్షులు పండ్లు తినడం చూశాం. కానీ ఇలా వరుస కట్టి మరీ కల్లు తాగడం ఇప్పుడు చూ స్తున్నాం.ప్రకృతి వింతే అని గ్రామస్తులు పేర్కొం టున్నారు.

# శ్రీచక్రేశ్వరుడి 67వ ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరం 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ చక్రేశ్వర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ స్వామి వారి జన్మదినోత్సవాన్ని వేద మంత్రోచ్ఛారణలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఉత్సవాల్లో భాగంగా తెల్లవారు జాము నుంచే గణపతి పూజ, అన్నపూర్ణ అమ్మ వారి కుంకుమార్చన, లఘు రుద్రాభిషేకం, హోమం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సాకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో



రాములు, మహేష్ మహారాజ్, శివ మహారాజ్, సంతోష్ శర్మ, రామ శర్మ, రమేష్ శర్మ, నాగేష్ శర్మ, లక్ష్మణ్ పటేల్‌తో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## హున్స గ్రామంలో రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా సాలూర మండలం హున్స గ్రామంలో జీవనదాన మహాకుంభ్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. జగద్గురు శ్రీమద్ రామానందాచార్య నరేంద్ర స్వామి మహారాజ్ శిష్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో యువకులు రక్తదాన శిబిరంలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో సుమారు వంద మందికి పైగా యువత, స్వచ్ఛంద సేవకులు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. హున్స గ్రామ సర్పంచి మర్కల్ శివకుమార్ స్వయంగా రక్తదానం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చీల శంకర్, రామ్ గంగానగర్ సర్పంచి సాయినాథ్, మాజీ ఎంపీటీసీ శివ కుమార్, మురిగె శంకర్, నాని, నిరీక్ష పాన్ కార్ రాజు, జిల్లా అధ్యక్షులు సాయినాథ్ కథలే, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుస్మిత బుచ్చల్వార్, మందర్న రాజు పటేల్, మాజీ జిల్లా అధ్యక్షులు జైరామ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



## యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు: సర్పంచ్

**ప్రజాపక్షం/గణపురం:** యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన గణపురం 11 జట్టు కి ట్రోఫీ ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ అందజేయగా రన్నర్ గా నిలిచిన రాయల్ రైజర్స్ కి ట్రోఫీ ని ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ అందజేశారు.

అనంతరం నగదు బహుమతులు గణపురం 11 జట్టు కు 5016 (పెరుమాండ్ల కుమారస్వామి గౌడ్ జ్ఞాపకర్థం రాయల్ రైజర్స్ జట్టు కి రూ.2016 లను సూర్య దేవర ప్రకాశం గుప్తా జ్ఞాపకర్థం అందజేశారు. స్పెషల్ ప్రైజ్ రూ. 2016 లను గోరంట్ల పూర్ణచందర్ అందజేశారు. క్రీడాకారులు సాయి వర్ధన్, హఫీజ్, ఇమ్రాన్, అఖిల్, సురేందర్, వాజిత్, రాకేష్, వహీద్,తరుణ్, ముజ్జు, కార్తీక్, వెంకటేష్, సోన్ను, రోహన్, నాయకులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల, క్రికెట్ పోటీలు

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలో అయిలాపూర్‌లో మార్కండేయ పద్మశాలి జయంతి సందర్భంగా మహిలలకు ముగ్గుల పోటీలు, క్రికెట్ పోటీలు జరిపారు. పలువురు మహిళలు, యువకులు పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులను, క్రికెట్ క్రీడాకారుడు షేర్ల గాగన్‌లను సన్మానించారు. కొత్తగా ఎన్నుకున్న సంఘ అధ్యక్షులుగా గోనెకృష్ణ, ఉపాధ్యక్షులుగా గుల్లె బాలకిషన్, కోశాధికారిగా నవీన్, కార్యదర్శిగా ఉప కార్యదర్శిగా పిస్క ప్రకాష్ సలహాదారులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మిశ్రమ కులాల ఎన్నికలు



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల అయిలాపూర్ కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మిశ్రమ కులం నూతన కార్యవర్గ అద్యక్షులు ఎంద్రాళ్ల గంగాధర్, ఉపాధ్యక్షులుగా ఎండి షరీఫ్, క్యాషియర్‌గా కుమ్మరి భూమన్న, అకౌంటెంట్‌గా డీకొండ ముత్యం, ప్రధాన కార్యదర్శిగా వడ్ల రాము, కార్యదర్శిగా చిత్తారి గౌడ్, గ్రామ కమిటి సభ్యులుగా మినకురి పోశెట్టి, బట్టు నడిపి గంగాధర్, సలహాదారులుగా మినుకురి గంగాధర్, వడ్ల రాజేశ్వర్, సాకలి ముత్యం, కుమ్మరి లక్ష్మన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన లయన్స్




**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నందిపేట్ సర్పంచ్‌గా ఎర్రం లింగం, ఉపసర్పంచ్ రాంచందర్, అయిలాపూర్ సర్పంచ్ మీసాల లక్ష్మి నారాయణలను సన్మానించారు. కార్యక్రమంలో గంగుల జనార్ధన్, బ్యాంకు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## భర్త ఇంటి ముందు భార్య నిరసన

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** తిరుమలనగర్‌లో తనకు న్యాయం చేయాలని ఆదివారం భర్త ఇంటి ముందు భార్య మహిళా సంఘాలతో కలిసి నిరసన చేశారు. కోరుట్లకు చెందిన చింతల సంయుక్త (24) అనే మహిళ ఆర్మూర్ పట్టణానికి చెందిన కత్రాజి ప్రశాంత్‌తో గత సంవత్సరం ఆగస్టు 13న వివాహం చేసుకోగా పెళ్లి అయిన నెల నుండే భర్త వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని ఆరోపిస్తూ మానసికంగా శారీరకంగా హింసించటం అనుమానించడం జరుగుతుందని ఆమె ఆరోపించారు. పోలీసులు తమకు న్యాయం చేసి కాత్రజీ ప్రశాంత్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై రమేష్, సిబ్బందితో అక్కడికి వెళ్లి నిరసన చేస్తున్న వారితో మాట్లాడి సముదాయించారు.



# నేటి నుండే నిర్మల్ సంస్కృతిక జాతర

## ఐదు రోజుల పాటు వైభవంగా 'నిర్మల్ ఉత్సవాలు'



**ప్రజాపక్షం/నిర్మల్ :** నిర్మల్ జిల్లా చారిత్రక వైభవాన్ని,కళా వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా నిర్వహించ తలపెట్టిన'నిర్మల్ ఉత్సవాలు' నేటి నుండి అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి.పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియం వేదికగా ఈ నెల 23వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఈ వేడుకలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో కలిసి ఉత్సవాల ఏర్పాట్లను క్షుణంగా పరిశీలించారు.ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి చిన్న అంశంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రధానంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన భారీ వేదిక,వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్,సాంస్కృతిక ప్రదర్శనల స్థలం,సందర్శకుల కోసం సిద్ధం చేసిన వసతులను ఆమె తనిఖీ చేశారు.నిర్మల్ జిల్లా అంటేనే కళలకు కాణాచి అని,ఆ వారసత్వం ప్రతిబింబించేలా విద్యార్థులచే ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఉత్సవాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్లు,పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్లే జోన్లు,భారీ ఎల్ఈడి తెరలు సందర్శకులకు ప్రత్యేక ఆకరణగా నిలవనున్నాయి.కేవలం వినోదం మాత్రమే కాకుండా,జిల్లా చరిత్రను ప్రస్తుత తరానికి వివరించేలా ప్రదర్శనలు ఉండాలని ఆమె పేర్కొన్నారు.తాగునీరు, పారిశుద్ధ్యం,నిరంతర విద్యుత్ సరఫరా,సరిపడినన్ని మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ఈ ఉత్సవాలలో నిర్మల్ కోటల వైభవం,ఖిల్లా ప్రాశస్త్యం,ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన నిర్మల్ కొయ్యబొమ్మల కళా నైపుణ్యాన్ని చాటి చెప్పేలా ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.వీటితో పాటు ఈ ప్రాంత వీర చరిత్రలో భాగమైన ఆదివాసీల పోరాట పటిమను,వారి విశిష్ట సంస్కృతిని నేటి తరానికి పరిచయం చేయనున్నారు.జల్, జంగల్, జమిన్, కోసం పోరాడిన కుమురం భీమ్ వంటి వీరుల గాథలను, ఆదివాసీల సాంప్రదాయ నృత్యాలైన గుసాడి, ధింసా వంటి కళారూపాలను ఈ వేదికపై ప్రదర్శించడం ద్వారా జిల్లా అస్తిత్వాన్ని చాటనున్నారు.అడవి బిడ్డల ఆచార వ్యవహారాలు,వారి జీవనశైలి ప్రతిబింబించేలా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయడం ఈ ఉత్సవాలకే హైలైట్ గా నిలవనుంది.పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని,అలాగే స్టేడియం పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇ బ్బందులు తలెత్తకుండా వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలను కేటాయించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వేలాదిగా తరలివచ్చే గురికాకుండా కూర్చునేందుకు తగినన్ని కుర్చీలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా యం త్రా ంగం అంతా సమన్వయం తో పనిచేసి ఈ ఉత్సవాలను ఒక మధుర జ్ఞాపకంగా మార్చాలని పిలుపునిచ్చారు. భోజన్న,డివైస్ఓ శ్రీకాంత్ రెడ్డి,డిఆర్డిఓ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్,హార్టికల్చర్ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,తహసిల్దార్ రాజు,వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన మల్లూర్ విద్యార్థులు



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట్‌లో జరుగుతున్న 35వ సబ్ జూనియర్ రాష్ట్ర స్థాయి ఖోఖో చాంపియన్‌షిప్‌కు నిజాంసాగర్ మండలంలోని మల్లూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. మల్లూర్ పాఠశాలలో చదువుతున్న అనుప్రియ, మధుకర్‌లు ఎంపికైనట్లు చెప్పారు. వీరు ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున రాష్ట్ర స్థాయిక ఎంపికైనట్లు చ్పెరు. వీరిని పాఠశాల హెచ్ఎం. ఎంఈఓ వై.తిరుపతిరెడ్డి, అద్యాపకబృందం, సర్పంచు, గ్రామపెద్దలు వీరిని అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పట్టణంలోని స్థానిక జివిఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల 200405 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు.చాలా రోజుల తర్వాత ఒకరినొకరు కలుసుకోవడంతో స్నేహితుల యొక్క యోగ క్షేమాలు తెలుసుకొని ఆనందంగా గడిపారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన తమ స్నేహితులను ఇలా ఒకేచోట అందరం కలుసుకోవడం ఎంతో బాగుందని తెలిపారు.సమ్మేళనంలో తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు రమ,సునీత,శ్రీలత,లావణ్య,విజయలక్ష్మి, మేడంలను ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలని గుర్తు చేసుకుంటూ ఆత్మీయ సమ్మేళనానికి వీడుకోలు పలికారు.బాలికల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా పల్లకి మహోత్సవ శోభాయాత్ర



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలోని శ్రీ వీరాంజనేయ శివ సాయి జంగల్ హనుమాన్ లో గల సాయిబాబా పల్లకి సేవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని సాయిబాబా ఆలయం నుండి పట్టణ పురవీధుల గుండా ఉత్తర వాహిని గౌతమి నది అయినా గోదావరి తీరం వరకు శోభ యాత్ర సాగింది.ఈ శోభాయాత్రకు దారి పొడవున మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.దారి పొడవునా ఆలయంలో సాయి పారాయణ చేసే మహిళలు కోలాటాలతో నృత్యాలు చేస్తూ అలరించారు.గోదావరి జల్లాలో బాబా ఉత్సవ విగ్రహానికి అభిషేకం చేశారు.తదనంతరం గోదావరి తీరంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు కొక్కుల ప్రదీప్ మాట్లాడుతూ ఈనెల 21న జరిగే బాబా జాతర మహోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలియజేశారు.ఈ పల్లకి సేవ మహోత్సవ కార్యక్రమంలో ఖానాపూర్ సీఐ అజయ్,ఎస్ఐ రాహుల్ గైక్వాడ్,ఖానాపూర్ పట్టణ ప్రముఖులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పి.ఈ.టి.ఏ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను బీజేఎల్పీ నేత,నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తూ వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థుల శారీరక,మానసిక దృఢత్వానికి కృషి చేయాలని కోరారు. పి.ఈ.టి.ఏ సంఘం జిల్లా అధ్యక్షుడు గుగ్లవత్ అంబాజీ,పట్టణ అధ్యక్షుడు సుంకరి సాయిలతో పాటు బీజేపీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి,జిల్లా బీజేవైయం అధ్యక్షుడు ఒడిసెల అర్జున్ పాల్గొన్నారు. అలాగే పట్టణ నాయకులు కమల్ నయన్, శ్రీరామోజు నరేష్,జుట్టు దినేష్,గంజి రాజు, పాతర్ల గణేష్,రా జేష్, విఠల్,ఈర్ల విజయ్, దీక్షిత్ రెడ్డి, ఉదయ్, పి.ఈ.టి.ఏ సంఘం కార్యవర్గ సభ్యులు ఈ ఆవిష్కరణ పాల్గొని విజయవంతం చేశారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

**ప్రజాపక్షం/తానూర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ(ఇంద్రమ్మ)చీరలు పంపిణీలో భాగంగా మండల కేంద్ర గ్రామపంచాయతీలో ఆదివారం సర్పంచ్ జాదవ్ సుగంధ బాయిమాధవరావు పటేల్,ఉప సర్పంచ్ ఫరూక్,( గ్రూప్ లో లేని మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.మాజీ సర్పంచ్ జాదవ్ మాధవరావ్ పటేల్,వార్డు సభ్యులు పవార్ సాయినాథ్, వాజీద్, షైబాజ్, గజానంద్,పండరి,రాంప్రసాద్,నాయకులు సోమేష్,లక్ష్మి న్, యోగేష్ ,నాగేష్,అలీఖాన్, అక్బర్ ,సోహెల్,ఐకెపి సిబ్బంది,దత్తాత్రి,మహిళలు,పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా కోశాధికారిగా పూర్ణచందర్ నియామకం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** భీమ్ ఆర్మీ నిర్మల్ జిల్లా కోశాధికారిగా ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన పల్లికొండ పూర్ణచందర్ నియమితులయ్యారు.ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు.మహనీయుల ఆశయాలను,ఉద్యమ లక్ష్యాలను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా ఈ నియామకం జరిగినట్లు భీమ్ ఆర్మీ నాయకులు తెలిపారు.కులమతాలకు అతీతంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రజలందరికీ భీమ్ ఆర్మీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.నియామక పత్రాన్ని అందజేసిన భీమ్ ఆర్మీ రాష్ట్ర కార్యదర్శి నిగులపు లింగన్న మాట్లాడుతూ,మహాత్మా జ్యోతిబాపూలే,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్,కాన్సీరామ్ ఆశయాలకు కట్టుబడి నిజాయితీతో పనిచేయాలని నూతన కోశాధికారికి సూచించారు.నిర్మల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల కమిటీలను త్వరితగతిన పూర్తి చేసి నివేదికను రాష్ట్ర కమిటీకి పంపాలని కోరారు.భీమ్ ఆర్మీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షుడు దాసరి శివ,జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరు కృష్ణ స్వామి,ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు మిత్రమండలి నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫినగర్,భవానినగర్ లోని మున్నూరు కాపు మిత్ర మండలి సంఘ భవనంలో ఆదివారం సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షుడిగా అప్పాల మహేష్,ఉపాధ్యక్షుడిగా అయ్యన్న గారి శ్రీనివాస్,నలిమెల పోశెట్టి,కార్యదర్శిగా గంగ్రత్ రమేష్,కోశాధికారిగా ఆదుముల్ల శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శులుగా ఒడ్నం రాజేందర్,కూన చంద్రకాంత్ లు ఎన్నికయ్యారు.అనంతరం ప్రమాణస్వీకారం చేయడం జరిగింది.నూతనంగా ఎన్నికైన సభ్యులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది.

## కవ్వాల్ అభయారణ్యంలో జంతు గణన సర్వే

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** కవ్వాల్ అభయారణ్యంలో జంతు గణన సర్వే ఈనెల 20వ తేదీ నుండి 6 రోజులపాటు జరుగుతుందనీ ఎన్డీఓ శివకుమార్ తెలిపారు.తను మాట్లాడుతూ ఈ జంతు గణన వలన అడవిలోని శాఖాహర,మాంసాహార జంతువులని లెక్కించడం జరుగుతుందన్నారు.ఈ సర్వేలో అటవీశాఖ సిబ్బందితో పాటు అదనంగా 35 మంది వాలంటరీల సహకారం తీసుకుంటామని,ఈ సర్వే ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని,గతంలో 2022వ సంవత్సరంలో నిర్వహించినట్లు వెల్లడించారు.

## నందిపేట్‌లో నందమూరి వర్ధంతి

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు ఘనంగా నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి పేద ప్రజలకు కూడు గుడ్డ నీడ ప్రతి మనిషికి అవసరమని చెప్పడం జరిగిన, రెండు రూపాయల కిలో బియ్యము, చీరె, ధోవతి ఇంటి నిర్మాణం చేపట్టి ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాలలో నిలిచిపోయారన్నారు. నందిపేట్ గ్రామంలో టౌన్ అధ్యక్షులు పి. రాజశేఖర్ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ నాయకులు నందిపేట్ మండల కార్యదర్శి అర్వపల్లి లక్ష్మి పతి, జ్యోతి, నారాయణ, దంతాల ఆనంద్, లక్ష్మి నారాయణ గౌడ్, ఆమందు మల్లేశ్, ఎస్కే గౌస్, బీమర్తి నరసయ్య, నవీన్ చాట్ల మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. తెలుగుదేశం కార్యకర్తలు రామారావు అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టిన అధికారులపై విచారణ చేపట్టాలి



ప్రజాపక్షం/ నర్సంపేట : కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టిన, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులపైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద కోట్లాది రూపాయల మట్టి దందా చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీస్, రెవిన్యూ, మున్సిపాలిటీ, ఇరిగేషన్, మైనింగ్, ఐటిడిఏ అధికారులు కలిసి చేసిన మట్టి దందా అన్ని ఆధారాలను శాటిలైట్ ద్వారా బిఆర్ఎస్ పార్టీ సేకరించిందన్నారు. దీనిపైనా బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా హైకోర్టులో ఫిల్ దాఖలు చేస్తుందన్నారు. నర్సంపేట మండలం రాజుపేట ఏజెన్సీ శివారు ముత్యాలమ్మ తండా గ్రామపంచాయతీ పరిధిలో మట్టిని తోడి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. మున్సిపాలిటీ అధికారులు, మైనింగ్ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు కూడా ఇందులో వాటాలు ఉన్నాయన్నారు. రాత్రంతా ఇతర ప్రాంతాలకు వందల టిప్పర్ల మొరం తరలిస్తూ దందా సాగిస్తున్నారు. పిసా చట్టం, 1/70చట్టాలకు తూట్లు పొడుస్తూ అధికార పార్టీ నాయకులు దందా కొనసాగిస్తున్నారు. ఒకే సిండికేట్ ద్వారానే జరగాలని చెప్పి మిగతా వాళ్లను మొరం తరలించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. దాడులు చేయడం, మహిళలను కొట్టడం, దూషించడం, పోలీసులు బెదిరించడం చేస్తున్నారన్నారు. దామెర చెరువులో లోతుగా మట్టి తవ్వడం వల్ల ఊటలు వచ్చి భవిష్యత్తులో మెడికల్ కళాశాలకు సమస్య ఉందని, ఎన్ఐఏ అధికారులు చెప్పినప్పటికీ పట్టించుకునే నాథుడే లేరన్నారు. నిబంధనల ప్రకారం ఎంత లోతు, ఎంత వెడల్పు తీసినటువంటి వివరాల సేకరణ కూడా చేయడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తవ్వుతున్నారు, దీనిపై ప్రత్యేక విచారణ జరగాలని, ఈ విచారణ ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా వాళ్లు పట్టించుకోవడం లేదన్నారు. హైకోర్టులో వీళ్ళందరి పైన బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ ద్వారా ఆధారాలతో పిల్ దాఖలు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాపక్షం/కొడిపల్లి: గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొడిపల్లి మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామంలో ఆదివారం రోజున చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే కొడిపల్లి పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మహమ్మద్ నగర్ గ్రామానికి చెందిన గాండ్ల రవి 35 ఈనెల 9వ తేదీన పని నిమిత్తం ఇంటి నుండి బయలుదేరి సాయంత్రం సమయంలో మహమ్మద్ నగర్ నుండి ద్విచక్ర వాహనంపై కొడిపల్లికి వెళుతుండగా డిసిసిబి బ్యాంక్ ఎదురుగా కుక్క అడ్డు రావడంతో తప్పించబోయి గాండ్ల రవి హైవే రోడ్డుపై ఉన్న డివైడర్‌కు ఢీకొట్టాడు, గాండ్ల రవికి తీవ్ర గాయాలు కావడంతో 108 సహాయంతో నరసాపూర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం నారాయణ సూరారం హాస్పిటల్ తరలించారు 8 రోజులు చికిత్స అనంతరం ఈనెల 17వ తేదీన గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం గాన్ల రవి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని తల్లి గాండ్ల సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రైతు వినూత్న ఆలోచన



ప్రజాపక్షం/నిజాంపేట్ : కేజీవీల్ ట్రాక్టర్లతో రోడ్లు దెబ్బతింటే జరిమానా విధిస్తామన్న అధికారుల హెచ్చరికల నేపథ్యంలో నిజాంపేటకు చెందిన రైతు గేరిగంటి స్వామి వినూత్నంగా ఆలోచించారు. తన పొలాన్ని దున్నేందుకు కేజీవీల్ అమర్చిన ట్రాక్టర్‌ను రోడ్డుపై నేరుగా నడపకుండా, మరో ట్రాక్టర్ సాయంతో దానిని తరలించారు. హరితో కలిసి చేపట్టిన ఈ వినూత్న ప్రయోగం స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. రోడ్డు దెబ్బతినకుండా మరో ట్రాక్టర్ సాయంతో తీసుకువెళ్లాలన్న ఆలోచన చేసిన రైతుని పలువురు అభినందించారు.

# ఆలయాల్లో ప్రత్యేక పూజలు



ప్రజాపక్షం/రేగోడ్ : మౌని అమావాస్య సందర్భంగా ఆదివారం రేగోడ్ మండలంలోని పలు ఆలయాల్లో పూజారి మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రేగోడ్‌కు చెందిన శ్రీధర్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. మర్పల్లి హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి సంగ్రామ్ మహరాజ్ హాజరై ప్రవచనాలు చెప్పారు. గున్న దత్తు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిస్తాం

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగించాలని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దామని టిడిపి గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ అధ్యక్షుడు పోశికంటి రమేష్ అన్నారు. ఆదివారం ఎన్‌టిఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాన్ని 14వ డివిజన్ ఎన్‌టిఆర్ నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, ఎనుమాముల ఎన్‌టిఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం

## డిసిసి ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ : ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్యాయకత్వంలో ప్రతి పేదవాడు అభివృద్ధి చెందుతున్నాడని సిద్దిపేట డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. అంతకు ముందు చిన్నకోదూర్ మండలం చౌడారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్ర నవీన్,దొంతర బోయిన లింగం, గడిచెర్ల విజయ్‌లు, డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కొరిమి రాజు, రెడ్డి మహేందర్ రెడ్డి, గణేశ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరి తప్పు చేశా

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



ప్రజాపక్షం/సంగారెడ్డి : మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ముఖ్య అనుచరులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అప్పటి పరిస్థితుల వల్ల కాంగ్రెస్ లో చేరాల్సి వచ్చిందన్నారు. చేరినా ఏం లాభం జరగలేదన్నారు. కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశాను. మూడు సార్లు బిఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచా అందులోనే ఉండి ఉంటే బాగుండేది. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు. రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి అని మహిపాల్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మరో వైపు ఇప్పటికే మహిపాల్‌రెడ్డి బిఆర్ఎస్ ముఖ్యనేతలకు టచ్‌లో ఉన్నారని అంటున్నారు. ఈ క్రమంలోనే తన అనుచరులను ఒక్కొక్కరిని కారెక్కిస్తున్నారని టాక్. త్వరలోనే గూడెం మహిపాల్‌రెడ్డి కూడా గులాబీ కండువా కప్పుకోవడం ఖాయమనే గుసగుసలు వినిపిస్తున్నాయి. పార్టీ ఫిరాయింపుల కేసులో మహిపాల్‌రెడ్డికి స్పీకర్ క్లీన్ చీట్ ఇచ్చారు. కాని ఇంకా సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. దీంతో ఏమైనా ఇబ్బందులు వస్తాయా? లేదా? అన్నది తేలాక మహిపాల్‌రెడ్డి తిరిగి గులాబీ పార్టీలోకి వెళ్తారన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై కాంగ్రెస్ నేతలు ఏ విధంగా స్పందిస్తారోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# కూడవెల్లి జాతరలో పోలీసుల ఓవరాక్షన్



ప్రజాపక్షం/నిజాంపేట్ : మౌని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామ పరిధిలోని ప్రసిద్ధిగాంచిన కూడవెల్లి పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ నేపథ్యంలో ఆలయ నిర్వాహకులు భక్తుల తాకిడికి సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు. దేవాలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్ ఏర్పాటు చేయగా పోలీసులు ఇష్టానుసారంగా వ్యవహరించడం.. వారికి తెలిసిన వారిని క్యూలైన్ లేకుండా దర్శనానికి పంపించడంతో ప్రశ్నించిన పత్రికా విలేఖరిపై దురుసుగా మాట్లాడడమే కాకుండా బయటకు నెట్టి వేశాడు. సమాజంలో ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా చేస్తున్న కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని జర్నలిస్టుల పక్షాన ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసు పేరిట ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచిస్తే కొందరు పోలీసులు వారి ఇష్టానుసారంగా వ్యవహరించడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు.

# ముంబైలో నిర్వహించిన మారథాన్‌లో పాల్గొన్న సిద్దిపేట రన్నర్స్

ప్రజాపక్షం/సిద్దిపేట: ముంబైలో ఆదివారం నిర్వహించిన ముంబై మారథాన్ 2026 సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని విజయవంతంగా రన్ పూర్తి చేశారు. ఈసందర్భంగా మారథాన్‌లో పాల్గొన్న ప్రతినిధులు మాట్లాడుతూ ఏ ప్రాంతంలో మారథాన్ జరిగిన అందులో సిద్దిపేట రన్నర్స్ పాల్గొనటం జరుగుతుందన్నారు. ఇ 42.1 కిలోమీటర్లు రన్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారపు అలవాట్లతో పాటు వాకింగ్, జాగింగ్, యోగ, ధ్యానం లాంటివి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో ఉండాలన్నారు. మారథాన్‌లో పాల్గొన్న సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నూనేగాని రాజు, డాక్టర్ వీరన్న, కిసర రమేశ్. కిసర విజయకుమార్, గందే అశోక్, నిమ్మ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్ : సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో 40 మంది లబ్దిదారులకు 18 లక్షల రూపాయల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, ప్రాణాలు కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని, వైద్య సహాయం కోసం ఎవరు అధైర్యపడవద్దని తెలిపారు. సిద్దిపేటలో అవసరం ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానన్నారు. సిద్దిపేట ప్రజలకు సేవ చేయడమే నా ధర్మం, నా బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి,డిసిసి మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, రాజ్‌బహదూర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, శాబుద్దీన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిపేటలో సమ్మక్క సారలమ్మ జాతర

ప్రజాపక్షం/ఖిలా వరంగల్ : ఈ నెల 28 నుండి దామెరగుట్టల వద్ద గల అమ్మవారిపేట శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జాతర చైర్మన్ కోడూరి భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 28న సాయంత్రం శ్రీ సారలమ్మ దేవత గద్దెకు వస్తుందని, 29న శ్రీ సమ్మక్క దేవత గద్దెకు వస్తుందని, 30న లక్ష్మి దేవతకు ఒడువాల బియ్యం సమర్పిస్తారని, 31 శనివారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవతలు వన ప్రవేశం చేస్తారని తెలిపారు. ఇట్టి జాతరకు వర్ధన్నపేట ఎంఎల్ఏ కెఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధా రాణి, దేవాదాయ శాఖ సహకారంతో జాతరలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సంవత్సరం సుమారుగా 2 లక్షలకు పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తాగునీటి సౌకర్యం, బారికేడ్లు, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం, పోలీస్ భద్రత తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ధర్మకర్తలు దాసి రాందేవ్, నాగరాజు, హరినాద్, రాంమూర్తి, సంతోష్, ప్రకాష్, నక్క కొమురెల్లి, కాయిత రాజు, రాజారావు స్వామి, రాజ్‌కుమార్, మైదం శ్రీవిద్య, రాజయ్యతో పాటు దేవాలయ ఇఒ భాస్కర్ పాల్గొన్నారు.